RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

బుధవారం 11 డిసెంబర్ 2024

quicktodaynews.com



### జాతీయ లోక్ అదాలత్

## సద్వినియోగం చేసుకోవాలి

**- రాజీమార్గమే రాజమార్గం ఎస్సై కృష్ణయ్య**



**మాడుగులపల్లి, డిసెంబర్ - 10 (క్విక్ టుడే న్యూస్):** ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాడుగులపల్లి ఎస్సై ఎస్.కృష్ణయ్య పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పెండింగ్లో ఉన్న కేసులు ఇరువర్గాలు రాజీ చేసుకునే అవకాశం ఉన్నందున రాజీ మార్గమే రాజమార్గం అని అన్నారు. ఇతర విషయాల గురించి ఏమైనా సందేహం ఉంటే మండల స్టేషన్ ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను

## పిలువకపోవడం సరైనది కాదు

**- బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర పీడిత సురేష్ యాదవ్**



**మిర్యాలగూడ, డిసెంబర్ - 10 (క్విక్ టుడే న్యూస్):** దామచర్ల మండలం వీర్లపాలెం లోని థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభానికి ఖమ్మం, నల్గొండ, వరంగల్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను పిలవకపోవడం సరైనది కాదని, ఇది ముమ్మాటికీ నల్లగొండ జిల్లాలో ఆధిపత్యం చెలాయిస్తున్న రెడ్డి సామాజిక వర్గ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీసీలను అవమానించడమేనని, బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర పీడిత సురేష్ యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీలను అణగదొక్కే ధోరణి నీ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు అవలంబిస్తున్నారని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే బీసీలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కోటిరెడ్డిని పిలవడం బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కనీసం బీసీ ఎమ్మెల్సీ మల్లన్న పిలవకపోవడం దురదృష్టకరమని, బీసీలను విస్మరిస్తే పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాము శ్రీకాంత్, నాగేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం

**-వ్యక్తిపై కేసు నమోదు**




**శివ్వంపేట డిసెంబర్ 10 (క్విక్ టు డే న్యూస్):** బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ రైస్ను పోలీసులు పట్టుకున్నారు. శివ్వంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాలు.. నమ్మదగిన సమాచారంతో ఉసిరిక పల్లి శివారులో వాహనాలు తనిఖీ చేయగా భువనగిరి జిల్లాకు చెందిన ధరావత్ లింగం అనే వ్యక్తి బొలెరో వాహనంలో పీడీఎస్ రైస్ తరలించడంతో పట్టుకున్నట్లు తెలిపారు. 11 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

### కురుమ సంఘం భవన ప్రారంభోత్సవాన్ని

# విజయవంతం చేయాలి

**ఈ నెల 14న ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి... ఏర్పాట్ల పరిశీలన**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10, (క్విక్ టుడే న్యూస్ ): నార్సింగ్ మున్సిపల్ పరిధిలోని కోకాపేట్ వద్ద నిర్మించిన దొడ్డి కొమరయ్య కురుమ సంఘం భవన ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్అండ్ బీ, హెచ్ ఎం డీ ఏ, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి భవన సముదాయాన్ని, విద్యుత్, నీటి కనెక్షన్, సభ డయాస్, భారి కేడింగ్, లైటింగ్, జనరేటర్ తదితరు ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 న భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. సభలో 30 వేల మంది పాల్గొననున్నందున ఎక్కడా, ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో చర్చించారు. ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, క్యామ మల్లేష్, డీసీపీ శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, కురుమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.




# రాజీ మార్గమే.. రాజ మార్గం..

**నల్గొండ -డి. ఎస్. పి కె శివరాం రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. డిసెంబర్ 10.(క్విక్ టు డే న్యూస్ )** : ఈ నెల డిసెంబర్ 14న జరగబోయే మెగా లోక్ అదాలత్ సందర్భంగా, నల్గొండ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో రాజీపడదగిన (కాంపౌడబుల్ కేసులు) కేసులలో కక్షిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నల్గొండ డి.యస్.పి కె శివరాం రెడ్డి మాట్లాడుతూ, క్షణికావేశంలో, విచక్షణ కోల్పోయి, ఆవివేకంతో పట్టింపులకి పోయి కేసులు నమోదు చేసుకుని పంథాలకి పోకుండా రాజీ పడే కేసులలో కక్షిదారులు రాజీ పడి అన్నదమ్ముల్లా మెలగాలని, రాజీ మార్గమే రాజమార్గం అని, ప్రతి ఒక్క కక్షీ దారుడు జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ రాజాశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో ఈ పెట్టి కేసులో, డ్రంకెన్ డ్రైవ్ లలో పట్టుబడిన వారు ఈ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకుని వారిపై నమోదైన కేసులని క్లియర్ చేసుకోని, వారికి సంబందించి పోలీస్ స్టేషన్ లో ఉన్న డాక్యుమెంట్స్ మరియు వస్తువులని తీసుకుని వెళ్ళమని సూచించారు. ఈ సమావేశంలో ఎస్. ఐ. లు సందీప్ రెడ్డి,సురేష్, సైదులు కౌన్సిలర్స్ ఆమిర్, బాబా సిబ్బంది శివరామ కృష్ణ, ఫరూక్, సైదులు, కృష్ణ నాయక్ మరియు కక్షిదారులు పాల్గొన్నారు.




### బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే

# పండుగ సాయన్నకు మనం ఇచ్చే అసలైన నివాళి

**- జాజుల లింగం గౌడ్**

మిర్యాలగూడ, డిసెంబర్ - 10 (క్విక్ టుడే న్యూస్): బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిన్నప్పుడే పండుగ సాయన్నకు మనం ఇచ్చే అసలైన నివాళి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పేద వర్గాల బంధువు పండుగ సాయన్న 134వ వర్ధంతి సందర్భంగా బీసీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లుర్పించారు. అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ ఆనాటి నిజాం నిరంకుశ పాలకులు ప్రజలను పెట్టి చాకిరి పేరుతో హింసిస్తూ, అక్రమ పన్నులు వసూలు చేస్తు, ప్రజల ధన, మాన, ప్రాణాలు దోచుకుంటున్న తరుణంలో నిజాం నవాబ్ అధికారులను ప్రశ్నిస్తూ వారికి సవాళ్ళుగా మారి వారిని ఎదురించి బహుజన రాజ్య స్థాపనకు ఎంతో ప్రయత్నం చేశారని, దాన్ని ఓర్వలేని కొంతమంది ఆధిపత్య శక్తులైన దేశ్ ముఖ్ లు, జాగిర్దారులు, భూస్వాములు, కరణం పటేళ్లు ఆనాటి నిజాం ప్రభుత్వం చేత పండగ సాయన్నను చంపించారని ఆయన బడుగు, బలహీన వర్గాల వారికి చేసిన సహాయం ఏనాటికి మరిచిపోరని అన్నారు. ఆయన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల వారు ఐక్యమై రాజ్యాధికారం స్థాపించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, మహేష్ గౌడ్, ఎర్రబెల్లి దుర్గయ్య, ఊరిబిండి శ్రీనివాస్ యాదవ్, దొనేటి శేఖర్, సత్య ప్రకాష్ నాయుడు, శరత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

